## క్లుప్తంగా

### ఫొటో ఎక్స్‌పో ట్రేడ్ షో పోస్టర్ ఆవిష్కరణ

నల్లగొండ టౌన్: తెలంగాణ రాష్ట్ర ఫొటో–వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 19, 20, 21 తేదీల్లో హైదరాబాద్‌లో నిర్వహించనున్న ఫొటో ఎక్స్‌పో ట్రేడ్ షో కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను గురువారం నల్లగొండలోని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో గంధం రూపేంద్రకుమార్, కంభంపాటి రవి, సామల వెంకటేశ్వర్లు, దాసపత్రి జనార్దన్, పెరిక నాగరాజు, సామన బోయిన రాము, కలగోని సప్తగిరి, కలగోని ధనుంజయగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### మాజీ మంత్రి పరామర్శ



సత్తెమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జగదీష్‌రెడ్డి

చండూరు : మండలంలోని తుమ్మలపల్లి మాజీ సర్పంచ్ బోయపల్లి సత్తమ్మ ఇటీవల మరణించింది. గురువారం సత్తమ్మ చిత్రపటానికి తుమ్మలపల్లిలో మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సత్తమ్మ కుమారులు తుమ్మలపల్లి దేవస్థాన చైర్మన్ బోయపల్లి సురేందర్ సోదరులను జగదీష్‌రెడ్డి పరామర్శించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ తోకల వెంకన్న, మున్సిపల్ కౌన్సిలర్లు కోడి వెంకన్న, అన్నెపర్తి శేఖర్, బీఆర్‌ఎస్ నాయకుడు మధుసూదన్ రావు, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు కొత్తపాటి సతీష్, అధికార ప్రతినిధి బొడ్డు సతీష్, కురుపాటి సుదర్శన్ పాల్గొన్నారు.

### విద్యార్థులకు ఆర్థికసాయం

నల్లగొండ: పట్టణానికి చెందిన చినపాక లక్ష్మీనారాయణ కుమారులు రితీష్, రాకేష్‌కు హాస్టల్ ఫీజు నిమిత్తం గురువారం డీఎస్ఆర్ సత్యం ఫౌండేషన్ ఆధ్వర్యంలో దోనాల శ్రీనివాస్‌రెడ్డి రూ.12 వేలు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శంకర్, సతీష్‌రెడ్డి, మనోజ్‌రెడ్డి, రవిగౌడ్, కిశోర్‌బాబు, వర్ధన్ పాల్గొన్నారు.

### నూతన కమిటీ ఎన్నిక



ఎర్ర శంభులింగారెడ్డి, అధ్యక్షుడు



బి. కన్నయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి

నకిరేకల్ : ట్రస్మా (తెలంగాణ రికగ్నైజ్‌డ్ స్కూల్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్) నకిరేకల్ మండల నూతన కార్యవర్గాన్ని గురువారం ఆ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు కందాల పాపిరెడ్డి ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎర్ర శంభులింగారెడ్డి, ఉపాధ్యక్షులుగా ఎస్.నాగరాజు, ఎల్ సరితారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బి.కన్నయ్యగౌడ్, సహాయ కార్యదర్శిగా గునుగుంట్ల శంకర్‌గౌడ్, కోశాధికారిగా మారుపాక నర్సయ్య, కార్యవర్గ సభ్యులుగా నోముల కవితామనోహర్‌రెడ్డి, కందాల శ్రీకాంత్‌రెడ్డి, కనుకుంట్ల సునీత వెంకట్‌రెడ్డి, జె.గంగరాజు, యశ్వత్‌రెడ్డి, లీనాఅంటోనిలు ఎన్నికయ్యారు.

### వాహనాల ఆర్సీ రద్దు చేస్తాం

నాంపల్లి: రేషన్ బియ్యం అక్రమ రవాణా కేసుల్లో ఎక్కువసార్లు పట్టుబడిన వాహనాల ఆర్సీ రద్దుకు సిఫారసు చేస్తానని పౌర సరఫరాల శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహసీల్దార్ మాచన రఘునందన్ అన్నారు. గురువారం నాంపల్లిలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రంగారెడ్డి జిల్లా నుంచి వచ్చి నాంపల్లి, గుర్రంపోడ్, చింతపల్లి ప్రాంతాల్లో రేషన్ బియ్యం అధిక ధరకు కొనుగోలు చేస్తున్నారని తనకు సమాచారం అందిందన్నారు.

### నేడు వైద్య శిబిరం

మునుగోడు: మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గైనకాలజిస్టులతో శుక్రవారం మహిళలకు వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు మండల వైద్యాధికారి డాక్టర్ మాధురి తెలిపారు. స్వస్థ్‌నారీ–స్వశక్తి పరివార్ అభియాన్ పథకంలో భాగంగా ఈ వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. మండలంలోని అన్ని గ్రామాల మహిళలు ఏదైనా అనారోగ్య సమస్య ఉంటే పరీక్షలు చేయించుకుని మందులు పొందాలని సూచించారు.

### 20న జిల్లా మహాసభలు

నల్లగొండ టౌన్: భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా మహాసభలు ఈ నెల 20న జిల్లా కేంద్రంలోని ఎఫ్‌సీఐ ఫంక్షన్ హాల్‌లో నిర్వహిస్తున్నామని తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి సీహెచ్.లక్ష్మీనారాయణ గురువారం తెలిపారు. మహాసభలకు ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు వంగూరి రాములు హాజరవుతారన్నారు.

### కమిషనర్‌కు వినతి

నల్లగొండ టౌన్: నల్లగొండ పట్టణంలోని హైదరాబాద్ రోడ్డులో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం ఎదుట ఇతర విగ్రహాలు పెట్టడం నిలుపుదల చేయాలని కోరుతూ గురువారం మున్సిపల్ కమిషనర్ ముసాబ్ అహ్మద్, ఆర్డీఓ అశోక్‌రెడ్డిలకు పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు పుట్టబోతుల సత్యనారాయణ వినతిపత్రం అందజేశారు. సంఘం ఉపాధ్యక్షులు మిర్యాల వెంకటేశం, పున్న రవీందర్, రాపోలు దత్త గణేశ్, సతీష్‌కుమార్ పాల్గొన్నారు.

# పంచాయతీ ఆదాయానికి గండి!

- నిబంధనలు అమలు చేయని అధికారులు
- టెండర్ డబ్బులు వసూలు చేయడంలో నిర్లక్ష్యం
- పది రోజుల్లో ముగియనున్న టెండర్




ఎల్లారెడ్డిగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయం

నార్కట్‌పల్లి : అధికారుల నిర్లక్ష్యంతో గ్రామ పంచాయతీ ఆదాయానికి గండి పడుతోంది. టెండర్ వేసిన వ్యక్తి చెల్లించాల్సిన నగదును వసూలు చేయడంలో అధికారులు అలసత్వం ప్రదర్శిస్తున్నారు. గ్రామ పంచాయతీ ద్వారా ఏర్పాటు చేసిన టెండర్ దక్కించుకున్న వ్యక్తి నిబంధనల ప్రకారం గడువు లోపు డబ్బులు చెల్లించాలి. లేకుంటే టెండర్‌దారుడు హక్కు కోల్పోతాడు. టెండర్ డిపాజిట్ జప్తు అవుతుంది. కానీ ఎల్లారెడ్డిగూడెం గ్రామపంచాయతీ అధికారులు టెండర్ డబ్బులు వసూలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు.

**టెండర్ డబ్బులు చెల్లించకపోవడంతో..**

నార్కట్‌పల్లి మండలంలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో 28 సెప్టెంబర్ 2024న కొబ్బరికాయల టెండర్ ఏర్పాటు చేశారు. ఆ టెండర్‌లో గ్రామానికి చెందిన చిక్కుల శ్రీనివాసులు రూ.60 లక్షల 60 వేలకు పాట దక్కించుకున్నాడు. రూ.60 లక్షల 50 వేలకు గ్రామానికి చెందిన కల్లూరి శ్రీను రెండో పాటదారుగా ఉన్నాడు. నిబంధనల ప్రకారం టెండర్ దక్కించుకున్న వ్యక్తి 48 గంటల్లో 80 శాతం డబ్బులు చెల్లించాలి. మిగతా 20 శాతం డబ్బులు 3 నెలల్లో చెల్లించాలని నిబంధనలు ఏర్పాటు పెట్టారు. మొదటి టెండర్‌దారుడు చిక్కుల శ్రీనివాసులు నిబంధనల ప్రకారం సమయానికి డబ్బులు చెల్లించకపోవడంతో అతడు గ్రామ పంచాయతీకి చెల్లించిన డిపాజిట్ డబ్బులు రూ.5 లక్షలు అధికారులు జప్తు చేశారు. దీంతో రెండో పాటదారుడు కల్లూరి శ్రీనుకు కొబ్బరికాయల టెండర్‌కు ఒక సంవత్సరం అనగా 28 సెప్టెంబర్ 2024 నుంచి 27 సెప్టెంబర్ 2025 వరకు హక్కుదారుడు అయ్యాడు.

**గ్రామ పంచాయతీ పేరున ప్లాట్ రిజిస్ట్రేషన్**

కల్లూరి శ్రీను హక్కు పొందిన వెంటనే 48 గంటల్లోపు రూ.48 లక్షల 40 వేలు చెల్లించాడు. మిగతా రూ.12 లక్షల 10 వేలకు గాను గ్రామంలోని సర్వే నంబర్ 783లో 200 గజాల భూమిని గ్రామ పంచాయతీ పేరున రిజిస్ట్రేషన్ చేశాడు. అయితే నేటికీ గ్రామ పంచాయతీ అధికారులు మాత్రం ప్లాటును ఆధీనంలోకి తీసుకోవడం గానీ, అతడి ద్వారా డబ్బులు వసూలు చేయడం గానీ చేయలేదు. ఈ నెల 27వ తేదీకి టెండర్ పూర్తవుతుంది. దీంతో టెండర్‌దారుడి నుంచి డబ్బులు వసూలు చేయాలని లేకుంటే ప్లాటు స్వాధీనం చేసుకోవాలని ఎల్లారెడ్డిగూడెం గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాం**

గ్రామ పంచాయతీ కార్యదర్శిగా నాలుగు నెలల క్రితం బాధ్యతలు తీసుకున్నా. అనంతరం కొబ్బరికాయల టెండర్‌ను పరిశీలించగా టెండర్‌దారుడు పూర్తిగా డబ్బులు చెల్లించలేదని తెలిసింది. వెంటనే అతడికి నోటీసులు జారీ చేశాం. స్పందించకపోవడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ నెల 11వ తేదీన షాపు వద్దకు పోయి షాపు సీల్ చేసే ప్రయత్నం చేశాం. టెండర్‌దారుడు అడ్డుకోవడంతో పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాం.

–చిరుమర్తి వెంకన్న, గ్రామ పంచాయతీ కార్యదర్శి

**నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులు**

ఇన్‌చార్జ్ ఎంపీడీఓ, ప్రస్తుత ఎంపీఓ సుధాకర్, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి ప్రస్తుత తహసీల్దార్ వెంకటేశ్వర్‌రావు, గ్రామ పంచాయతీ కార్యదర్శి గీతాంజలి సమక్షంలో ఆనాడు టెండర్ నిర్వహించారు. మొదటి టెండర్‌దారుడు నిబంబధలు పాటించకపోవడంతో అతడి వద్ద నుంచి డిపాజిట్ డబ్బులు రూ.5లక్షలు జప్తు చేశారు. అయితే రెండో టెండర్‌దారుడు నిబంధనలు పాటించకపోయిన అతడిపై చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

## చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి



నకిరేకల్ : క్రీడాకారులకు బహుమతులు అందజేస్తున్న ఎంపీ కిరణ్‌కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే వీరేశం

- భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్ : విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. నకిరేకల్ మినీ స్టేడియంలో రెండురోజులపాటు నిర్వహించనున్న నియోజకవర్గ స్థాయి పాఠశాల విద్యార్థుల కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ బాలబాలికల ఆటల పోటీలను గురువారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహించేందుకు ఈ ఆటల పోటీలను ప్రభుత్వం నిర్వహిస్తోందన్నారు. అనంతరం తొలి రోజు వివిధ ఆటల్లో గెలుపొందిన జట్లకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్, మున్సిపల్ చైర్‌పర్సన్లు గుత్తా మంజుల, చౌగోని రజిత, పీఏసీఎస్ చైర్మన్ నాగులంచ వెంకటేశ్వరరావు, వివిధ మండలాల ఎంఈఓలు మేక నాగయ్య, సైదానాయక్, అంజయ్య, హ్యాండ్ బాల్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకాయల పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

**శిశు సంక్షేమం కోసం కృషి**

శిశు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. నకిరేకల్‌లోని సాయి కల్యాణ మండపంలో నియోజకవర్గ స్థాయిలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది శిక్షణ ముగింపు కార్యక్రమంలో గురువారం వారు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా పోషణ మాసంపై అంగన్‌వాడీ సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ప్రాజెక్టు అధికారిణి అస్రా అంజుమ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమరలో మార్కెట్, మున్సిపల్ చైర్‌పర్సన్లు గుత్తా మంజుల, చౌగోని రజిత, పీఏసీఎస్ చైర్మన్ నాగులంచ వెంకటేశ్వరరావు, సూపర్‌వైజర్లు సునీత, భవాని, సరిత, శారద, కళావతి, అంజమ్మ, జ్యోతి, పద్మావతి పాల్గొన్నారు.

**ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్య సేవలు**

చిట్యాల: ప్రజలందరికీ ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. వెలిమినేడు, చిట్యాల పీహెచ్‌సీలకు ఎంపీఎల్ పరిశ్రమ ఆర్థిక సహకారంతో ఆర్వో వాటర్ ప్లాంట్, వైద్య పరికరాల అందజేసే కార్యక్రమంలో గురువారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంతో కలిసి ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు. ప్రభుత్వ ఆస్పత్రులకు వైద్య పరికరాలు, ఆర్వో వాటర్ ప్లాంట్‌లను సమకూర్చిన ఎంపీఎల్ పరిశ్రమ యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. కార్యక్రమంలో తహసీల్దార్ జి.కృష్ణనాయక్, ఎంపీడీఓ జయలక్ష్మీ, వైద్యాధికారులు ఉబ్బు నర్సింహ, ఈసం వెంకటేశ్వర్లు, సత్య నరేష్, ఏఎంసీ చైర్మన్ నర్రా వినోదమోహన్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, వైస్ చైర్మన్ బొంతల అంజిరెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ పిశాటి భీష్మారెడ్డి, డీసీసీ కార్యదర్శి పోకల దేవదాసు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనర్సింహ, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జడల చినమల్లయ్య, గోలి గణేశ్, సుర్కంటి సత్తిరెడ్డి, ఎంపీఎల్ పరిశ్రమ ప్రతినిధులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో ముత్యాలమ్మ బోనాల వేడుకలు



ముత్యాలమ్మ తల్లిని దర్శించుకుంటున్న ఎంపీ చామల కిరణ్‌కుమార్, ఎమ్మెల్యే వేముల వీరేశం



ముత్యాలమ్మ తల్లిని దర్శించుకుంటున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



బోనాలతో ఊరేగింపుగా వెళ్తున్న గ్రామస్తులు

నకిరేకల్ : జిల్లాలో చిట్టచివరి బోనాల పండుగ నకిరేకల్ మండలం చందుపట్ల గ్రామంలో గురువారం కనులపండువగా సాగింది. భజనలు, డప్పుచప్పుళ్లతో మహిళలు బోనాలను నెత్తిన పెట్టుకుని ముత్యాలమ్మ అమ్మవారికి దూపదీప, నైవేద్యాలు సమర్పించారు. గ్రామస్తులు గ్రామం నుంచి రాణి రుద్రమదేవి మరణ శిలాశాసనం సమీపంలో ఉన్న ముత్యాలమ్మ ఆలయం వరకు భారీ ఊరేగింపుగా వచ్చి అమ్మవారి బోనాలు సమర్పించి పూజలు చేశారు. భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం.. అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు నలగాటి ప్రసన్నరాజ్ వేర్వేరుగా వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ వేడుకల్లో మార్కెట్ చైర్మన్ గుత్తా మంజుల, ఆలయ చైర్మన్ నర్సింగ్ వెంకటేశం, మాజీ ఎంపీటీసీలు పుట్ట సరిత సత్యనారాయణ, ఇమడపాక లక్ష్మీ వెంకన్న, గోనె నర్సింహారావు, ఆలయ ప్రతినిధులు మల్కిరెడ్డి రంగారెడ్డి, నర్సింగ్ సోమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడు సంత వేలం

మునుగోడు: మండల కేంద్రంలో ప్రతి గురువారం జరిగే కూరగాయల సంత వేలం పాట రూ.58,000 పలికింది. గ్రామ పంచాయతీ అధికారులు ఈ నెల 25 నుంచి 2026 మార్చి 31 వరకు సంత లీజుకు ఇచ్చేందుకు గురువారం మునుగోడు గ్రామ పంచాయతీ కార్యాలయంలో వేలం నిర్వహించారు. ఇద్దరు వేలందారులు పాల్గొని పాటపాడారు. అందులో అధికంగా రూ.58,000 వేలం పాట పాడిన పందుల శ్రీనుకు సంత దక్కింది. కార్యక్రమంలో డీఎల్‌పీఓ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ యుగేందర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు గుణాత్మక విద్య అందించాలి



పాఠశాలలోని స్టోర్ రూమ్‌ను పరిశీలిస్తున్న డీఈఓ భిక్షపతి

మర్రిగూడ : ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు ఉపాధ్యాయులు గుణాత్మక విద్య అందించేందుకు కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం భిక్షపతి అన్నారు. గురువారం మర్రిగూడ మండల పరిధిలోని దామెరబీమనపల్లి ప్రాథమిక, ఉన్నత పాఠశాలతోపాటు మర్రిగూడ మండల కేంద్రంలోని కేజీబీవీని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉపాధ్యాయుల టీచింగ్ డైరీలు, పాఠశాల రికార్డులు, పాఠశాలల పరిసరాలు, మధ్యాహ్న భోజనం, కిచెన్ గార్డెన్‌ను పరిశీలించి ఉపాధ్యాయులు పలు సూచనలు చేశారు. ఉపాధ్యాయులందరూ విద్యార్థులకు ఆంగ్లంలోనే బోధించాలని ఆదేశించారు. అనంతరం తరగతి గదిలో విద్యార్థులను పలు ప్రశ్నలు వేసి జవాబులు రాబట్టారు. కార్యక్రమంలో ఎంఈఓ బిట్టు శ్రీనివాస్, హెచ్‌ఎం ఉదావత్ లచ్చిరాం, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తే చర్యలు తప్పవు

మర్రిగూడ : ప్రభుత్వ అనుమతి లేకుండా ఎవరైనా అక్రమంగా ఇసుకను తరలిస్తే చర్యలు తప్పవని ఎస్ఐ మునగాల కృష్ణారెడ్డి అన్నారు. గురువారం రాంరెడ్డిపల్లి, చర్లగూడెం గ్రామాలకు చెందిన 14 మంది చర్లగూడెం రిజర్వాయర్ నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారనే సమాచారం మేరకు దాడులు నిర్వహించారు. వారిని పట్టుకుని కేసులు నమోదు చేసి తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు ఎదుట బైండోవర్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు. బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించిన వారికి ఏడాది పాటు జైలు శిక్ష, రూ.లక్ష జరిమానా ఉంటుందని హెచ్చరించారు.

## ప్రపంచ వెదురు దినోత్సవం

కట్టంగూర్ : ప్రపంచ వెదురు దినోత్సవాన్ని గురువారం కట్టంగూర్‌లో మేదరి (మహేంద్ర) సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెదురు వస్తువుల ప్రదర్శనను ఆ సంఘం జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు నోముల వెంకటేశ్వర్లు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ వస్తువులు మార్కెట్‌లోకి రావడంతో చేతివృత్తుల మీద ఆధారపడి జీవించే మేదరుల జీవనం అగమ్యగోచరంగా మారిందన్నారు. ప్రభుత్వం చొరవ చూపి మార్కెట్‌లోకి ప్లాస్టిక్ వస్తువులు రాకుండా చర్యలు తీసుకుని మేదరుల వృత్తిని కాపాడాలన్నారు. అడవి నుంచి వచ్చే వెదురును మేదరులకు తక్కువ ధరకు సరఫరా చేయాలని కోరారు. కార్యక్రమంలో నోముల శ్రీనివాస్, వరలక్ష్మి, ప్రశాంత్, ఉదయ్, దీప, సౌజన్య పాల్గొన్నారు.

## రైతులకు తప్పని యూరియా తిప్పలు



శాలిగౌరారం పోలీస్‌స్టేషన్ వద్ద యూరియా రశీదుల కోసం క్యూకట్టిన రైతులు

శాలిగౌరారం: యూరియా కష్టాలు రైతులను ఇంకా వెంటాడుతూనే ఉన్నాయి. రోజులు గడుస్తున్నా పరిస్థితిలో మార్పు కనిపించడంలేదు. యూరియా వచ్చిందంటే చాలు విక్రయ కేంద్రాల వద్ద క్యూలైన్లలో నిలబడి పడిగాపులు కాయక తప్పడంలేదు. బుధవారం సాయంత్రం శాలిగౌరారం మండలానికి 60 టన్నుల యూరియా వచ్చింది. అందులో శాలిగౌరారంలో ఆగ్రో రైతుసేవా కేంద్రానికి 20 టన్నులు, సాయినాథ్ ఎరువుల షాపునకు 20 టన్నులు, పెర్కకొండారంలోని ఆగ్రో రైతు సేవా కేంద్రానికి 20 టన్నుల యూరియా వచ్చింది. మండల కేంద్రంతోపాటూ పెర్కకొండారంకు యూరియా వచ్చిన విషయం తెలుసుకున్న రైతులు గురువారం ఉదయం నుంచే ఆయా కేంద్రాల వద్ద భారీగా క్యూలైన్లు కట్టడంతోపాటూ చెప్పులు, రాళ్లను సైతం క్యూలైన్‌లో పెట్టారు. మండల వ్యవసాయ అధికారి సౌమ్యశృతి సిబ్బందితో ఉదయం మండల కేంద్రానికి చేరుకుని పరిస్థితులను బట్టి రైతుకు ఒక్క బస్తా చొప్పున టోకెన్ పద్ధతి ద్వారా యూరియా అందించేందుకు ప్రయత్నించగా రైతుల మధ్య తోపులాట జరిగింది. టోకెన్లు ఎరువుల దుకాణాల వద్ద జారీ చేయడం సాధ్యం కాకపోవడంతో పోలీస్‌స్టేషన్‌లో యూరి యా టోకెన్లు జారీ చేస్తామని చెప్పారు. దీంతో అప్పటి వరకు క్యూలైన్‌లో ఉన్న వందలాది మంది రైతులు ఒక్కసారిగా పోలీస్‌స్టేషన్ వద్దకు పరుగులు పెట్టారు. రైతుల సంఖ్యను పరిశీలించిన వ్యవసాయ సిబ్బంది భూమి పట్టాదారు పాసుపుస్తకానికి ఒక బస్తా చొప్పున టోకెన్లను జారీ చేశారు. కొంతమంది రైతులు కేవలం ఆధార్‌కార్డు మాత్రమే వెంట తెచ్చుకోవడంతో వారికి యూరియా టోకెన్లను జారీ చేయలేదు. దీంతో కొంతసేపు రైతులు వ్యవసాయ అధికారులతో వాగ్వాదానికి దిగారు. రైతుల ఆందోళనలు, వాగ్వాదాల నడుమ మండల కేంద్రంలో 888 మంది రైతులకు, పెర్కకొండారం గ్రామంలో 444 మంది రైతులకు యూరియా టోకెన్లను జారీ చేశారు. సుమారు 500 మందికి పైగా రైతులు యూరియా టోకెన్లు అందకపోవడంతో నిరాశతో వెనుదిరిగిపోయారు.

## సాగు చేసినవారికే యూరియా విక్రయించండి



సిబ్బందితో మాట్లాడుతున్న ఆర్డీఓ శ్రీదేవి

మునుగోడు: వానాకాలం సీజన్‌లో పంటలు సాగు చేసిన రైతులకు మాత్రమే యూరియా విక్రయించాలని, పంటలు సాగుచేయని వారికి ఎట్టి పరిస్థితుల్లో విక్రయించవద్దని చండూరు ఆర్డీఓ శ్రీదేవి సూచించారు. మునుగోడులోని పీఏసీఎస్ కార్యాలయంలో యూరియా కేంద్రాన్ని గురువారం ఆమె ఆకస్మికంగా తనిఖీచేశారు. అక్కడే ఉన్న వ్యవసాయ శాఖ, పీఏసీఎస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం యూరియా కోసం వచ్చిన రైతులతో మాట్లాడుతూ.. పంట సాగు చేసిన ప్రతి రైతుకు యూరియా అందుతుందని అన్నారు. ఆమె వెంట తహసీల్దార్ ఎన్.నరేష్, ఏఓ పద్మజ, ఆర్ఐ, సీఈఓ, వ్యవసాయ శాఖ సిబ్బంది ఉన్నారు.

## నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం

నల్లగొండ టూటౌన్: ఎస్జీఎఫ్ నల్లగొండ నియోజకవర్గ స్థాయి అండర్–14, 17 బాలబాలికల కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడా పోటీలను నల్లగొండలోని కేపీఎంగౌడ్ జూనియర్ కాలేజీలో గురువారం మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ ప్రారంభించారు. అనంతరం ఆయన క్రీడాపోటీలను తిలకించారు. కార్యక్రమంలో ఎంఈఓ అరుంధతి, కోమటిరెడ్డి ప్రతీక్‌రెడ్డి కాలేజీ ట్రస్ట్ సీఈఓ గోనారెడ్డి, తహసీల్దార్ పరశురాం, ఎంపీడీఓ యాకూబ్, విమల, పద్మ, నరసింహనాయక్, వీసం రాజు, రామ్మోహన్, ఫయాజ్, కుంభం రామ్, నర్సిరెడ్డి పాల్గొన్నారు.



కబడ్డీ ఆడుతున్న క్రీడాకారులు


## కంది సూర్యనారాయణ ఆదర్శప్రాయుడు



సూర్యనారాయణను సన్మానిస్తున్న నాయకులు

నల్లగొండ టౌన్ : వెనుకబడిన తరగతుల కులాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న గాంధేయవాది కంది సూర్యనారాయణ ఆదర్శప్రాయుడని నాయీ బ్రాహ్మణ సంఘం రాష్ట్ర నాయకుడు డివి నరేంద్ర రావు అన్నారు. గురువారం హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో తెలంగాణ నాయీబ్రాహ్మణ చైతన్య సమితి అధ్యక్షుడు చేర్యాల రాకేష్ ఆధ్వర్యంలో సూర్యనారాయణ దంపతులను సన్మానించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ 94 సంవత్సరాల వయసులో కూడా సూర్యనారాయణ యువకులతో పోటీపడుతూ సంఘానికి చేస్తున్న సేవలు ఎనలేనివన్నారు. అనంతరం వివిధ జిల్లాల ప్రతినిధులు సూర్యనారాయణ–సుగుణ దంపతులను గజమాల, జ్ఞాపికలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. డాక్టర్ రాపోలు సుదర్శన్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో రిటైర్డ్ ఆర్డీఓ సూర్యనారాయణ, దేవరకొండ నాగరాజు, చెన్నారం మల్లేష్, వనపట్ల సుబ్బయ్య, గుర్రప్ప, యాక నారాయణ, కొలనుపాక కుమారస్వామి, యాదగిరి, నేలపట్ల చంద్రశేఖర్, నేలపట్ల రమేష్, ముక్త శీను, గాంధీబాబు, ఎం.అనంత దుర్గాప్రసాద్, ఈ. శ్రీకాంత్, దుగ్యాల ప్రేమ్‌నాథ్, సుధీర్, కంది వెంకట్, హనుమాన్ ప్రసాద్, శ్రీనివాస ప్రసాద్, భజరంగ్ ప్రసాద్, కపిల్ ప్రసాద్, సంధ్య, సునంద, మంజుల, మాధవి, కవిత, వైష్ణవి ఉల్లాష్, రాము తదితరులు పాల్గొన్నారు.

## దూగుంట్ల శ్రీధర్‌కు సన్మానం



శ్రీధర్‌ను సన్మానిస్తున్న సంఘం నాయకులు

నల్లగొండ టౌన్: బీసీ సంక్షేమ సంఘం అడ్వకేట్ ఫోరం రాష్ట్ర కన్వీనర్‌గా ఎన్నికైన దూగుంట్ల శ్రీధర్ మొదటిసారి నల్లగొండకు వచ్చిన సందర్భంగా బుధవారం బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యాలయంలో శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీలకు అన్ని రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. బీసీ న్యాయవాదులకు జనాభా దామాషా ప్రకారం కోర్టుల్లో వాటా కల్పించాలన్నారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు మిర్యాల యాదగిరి, సంఘం జిల్లా అధ్యక్షుడు దుడుకు లక్ష్మీనారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్.వి.యాదవ్, గుండు వెంకటేశ్వర్లు, పుట్టా వెంకన్నగౌడ్, గంగాధర వెంకటేశ్వర్లు, ఎలగందుల శ్రీధర్, బత్తుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## వైద్యులు రోగులకు అందుబాటులో ఉండాలి



మాట్లాడుతున్న సత్యనారాయణ

నల్లగొండ టౌన్: వైద్యులు 24 గంటలు రోగులకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్యం అందించాలని మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సత్యనారాయణ అన్నారు. గురువారం ప్రభుత్వ ఆస్పత్రిని తనిఖీ చేసి ఫార్మకో విజిలెన్స్ అవగాహనపై వైద్యులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆస్పత్రిలోని అన్ని వార్డులు తిరిగారు. అనంతరం మాట్లాడుతూ రోగులకు భోజన వసతి, తాగునీరు, పారిశుద్ధ్యం వంటి మౌలిక వసతులు అందేలా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. రోగులతో సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల బలోపేతంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, అందుకు అనుగుణంగా పని చేయాలని సూచించారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో డిప్యూటీ సూపరింటెండెంట్, డాక్టర్ నగేష్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామచంద్ర, డాక్టర్ యామిని, డాక్టర్ రమేష్, మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పాఠశాలను హరితవనంగా మార్చాలి

మునుగోడు: మండలంలోని ప్రతి పాఠశాల ఆవరణను హరితవనంలా మార్చాలని ఎంఈఓ మల్లేషం సూచించారు. గురువారం మునుగోడు మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల హెచ్‌ఎంలకు స్వచ్ఛ విద్యాలయ పురస్కార్ కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో మొక్కలు నాటడంతోపాటు విద్యార్థులకు అవసరమైన మంచినీటి సౌకర్యం, మరుగుదొడ్ల ఏర్పాటు, ఇతర సౌకర్యాలను విధిగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. విద్యార్థుల్లో స్నేహ సంబంధాలు మెరుగుపరచడంతోపాటు వ్యక్తిగత శుభ్రతపై ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలన్నారు.

## యూరియా కొరత నివారించాలని వినతి



వినతిపత్రం అందజేస్తున్న మధుసూదన్‌రెడ్డి

నల్లగొండ టౌన్: జిల్లాలో యూరియా కొరత నివారించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ బీజేపీ కిసాన్‌మోర్చా జాతీయ నాయకుడు గోలి మధుసూదన్‌రెడ్డి గురువారం జిల్లా వ్యవసాయాధికారి కార్యాలయంలో సూపరింటెండెంట్ శ్రీనివాస్‌కు వినతి పత్రం అందజేశారు. జిల్లాలో యూరియా కొరత కారణంగా రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రైతుల డిమాండ్ మేరకు యూరియా అందుబాటులో ఉంచాలని కోరారు. ఆయన వెంట నాయకులు గుండా నవీన్‌రెడ్డి, బోగరి అనిల్‌కుమార్, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, మంగిలిపల్లి కిషన్ ఉన్నారు.

## చెరువు మరమ్మతు పనులు ప్రారంభం

గట్టుప్పల్ : మండలం పరిధిలోని నామాపురం గ్రామంలో కోమటి కుంట మరమ్మతులకు ఓఎన్ఎం నిధులు 6.5 కోట్లు మంజూరయ్యాయి. గురువారం చెరువు మరమ్మతు పనులను డీఈ సురేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నామని జగన్నాథంతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సేవా దళ్ జిల్లా అధ్యక్షుడు మేకల సాగర్‌రెడ్డి, జేఈఈ భాగ్యలక్ష్మి, జశ్వంత్, రవీందర్, రైతులు పాల్గొన్నారు.